18 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

10 జనవరి 2025 | శుక్రవారం | పేజీలు : 9


## ఉపముఖ్యమంత్రికి ఆమనగల్లులో ఘన స్వాగతం

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 09): వనపర్తిలో నిర్వహించే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవితో కలిసి రోడ్డు మార్గంలో వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు గురువారం ఆమనగల్లులో కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మండ్లీ రాములు,

మిగతా 2లో



# మహేశ్వరం అభివృద్ధి ధ్యేయం సబితా రెడ్డి

### పడమటి తండాలో పంచాయితీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



గ్రామ పంచాయితి భవనాన్ని ప్రారంభిస్తున్న సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 9): మహేశ్వరం నియోజక వర్గ అభివృద్ధే ధ్యేయమని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పడమటి తాండ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మాజీ సర్పంచ్ సభావత్ అనితా రవి నాయక్, లింగ్యా నాయక్‌తో కలిసి గ్రామ పంచాయితి భవనాన్ని ప్రారంభించి గ్రామ ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా

మిగతా 2లో



## మణికొండ మున్సిపల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

### అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టాలని ఫిర్యాదు

మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 09):
మణికొండ మున్సిపల్‌లోని స్థానికుల పిర్యాదుల మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ చిన్న చెరువు, పెద్దచెరువులను పరిశీలించారు. మణికొండ మున్సిపల్‌లోని చిన్న చెరువు, పెద్ద చెరువు సమీపంలోని ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో నిర్మాణాలు చేస్తున్నారని, ఆనంద్‌హోమ్, పూజిత నిర్మాణలపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు, పర్యావరణ ప్రేమికురాలు మధూళిక పిర్యాదు చేయడంలో గురువారం రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ సామాన్యులకు, బడాబాబులకు ఓకే సమన్యాయం ఉండాలని అన్నారు. హైడ్రా ద్వారా ప్రజలకు మంచి జరగాలని కొరారు. పర్యావరణం కాపాడుతూ ముందు తరాలకు స్ఫూర్తి గా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ త్వరలోనే అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకొని చెరువులను కాపాడుతామని అన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు

# ప్రైవేటుకు ధీటుగా ఉత్తీర్ణత సాధించాలి

**- జిల్లా కలెక్టర్ సి నారాయణ రడ్డి**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 09) : ఇబ్రహీం పట్నం నియోజకవర్గం, అబ్దుల్లా పూర్ మెట్ మండలం, కోహెడ గ్రామంలోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి విద్యార్థులకు దుప్పట్లు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.నూతన సంవత్సరం సందర్భంగా ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజనల్ సిబ్బంది షెడ్యూల్ కులాల వసతి గృహ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీకి

మిగతా 2లో



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## గిరిజనుల ఉన్నతి కొరకు పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల వారికి దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (జనవరి 09): భారత ప్రభుత్వం యొక్క గిరిజన Ministry of Tribal Affairs, Govt.of India మరియు రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఉతర్వుల మేరకు 2024-25 సం. గాను ప్రభుత్వేతర NGO's/VO's(Non-Government Organization / Voluntary Organization)గిరిజనుల ఉన్నతి కొరకు పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల నుండి నూతన ప్రాజెక్ట్‌ల కొరకు ఆన్‌లైన్ నందు దరఖాస్తులు కోరడమైనది. తేది: 01.01.2025 నుండి 15.02.2025 వరకు (45 రోజులు) ఆన్ లైన్ ద్వారా www.ngo.tribal.gov.in దరఖాస్తు చేసుకోగలరు. అర్హత కలిగిన ప్రభుత్వేతర NGO's/VO's(Non-Government Organization / Voluntary Organization) సంస్థ మరియు గిరిజనుల ఉన్నతి కొరకు పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల వారు దరఖాస్తు చేసుకోగలరని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

# మేడ్చల్ రూరల్ జిల్లాలో నూతన భాజపా అధ్యక్షుల నియామకం

- **నూతన అధ్యక్షులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలి**
- **ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ వి మురళీధర్ గౌడ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 09): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మేడ్చల్ రూరల్ జిల్లాలో కొత్త అధ్యక్షులను నియమించేందుకు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి డా. వి. మురళీధర్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. భాజపా ఆశయాలను గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తరించే దిశగా ఈ నియామకాలు జరగడం గొప్ప ముందడుగు, అని ఆయన అన్నారు.
ప్రస్తుత అధ్యక్షుల నియామకాలు:

1. కావేరీ శ్రీధర్ ముదిరాజ్ – గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ
2. అక్కాలదేవి శ్రీశైలం – మేడ్చల్ రూరల్ మండలం
3. పట్నం నరసింహ రెడ్డి – తుమ్ముంట మున్సిపాలిటీ
4. కొరివి కృష్ణ – శామీర్పేట మండలం
5. కలింకోట కమలాకర్ – జవహర్ నగర్ (వెస్ట్)
6. కొండబోయిన నాగరాజు యాదవ్ – నాగారం మున్సిపాలిటీ
7. బస్వ రాజు గౌడ్ – ఘట్కేసర్ రూరల్ మండలం
8. నానావత్ సురేష్ నాయక్ – పోచారం మున్సిపాలిటీ
9. తలారి రవి యాదవ్ – బోడుప్పల్ (వెస్ట్)

డా. మురళీధర్ గౌడ్ సందేశం:



డాక్టర్:వి.మురళీధర్ గౌడ్

ప్రజాసేవలో నిబద్ధతతో ముందుకు సాగేందుకు ఈ నాయకులు కీలక పాత్ర పోషిస్తారు. భాజపా ఆశయాలను ప్రజల్లో మరింత సమర్థవంతంగా చేర్చేలా వారి కృషి కొనసాగుతుంది. ఈ సమావేశానికిపట్లోళ్ళ విక్రం రెడ్డి (జిల్లా అధ్యక్షులు), బుద్ధి శ్రీనివాస్, కొమ్మిడి శోభరెడ్డి, జిల్లాల తిరుమలరెడ్డి, కూరపాటి విజయ్ కుమార్, అమరం మోహన్ రెడ్డి, అచ్చిని నరసింహ, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, గుండ్ల ఆంజనేయులు గౌడ్, గౌరారం జగన్ గౌడ్, పాతూరి ప్రభాకర్ రెడ్డి, రాసాల నర్సింగ్ రావు యాదవ్, గణపురం శ్యాం సుందర్ శర్మ తదితరులు హాజరయ్యారు. ఈ నియామకాలు భాజపా స్థానిక శక్తిని మరింత బలపడేలా చేస్తాయని, భాజపా కార్యకర్తలలో ఉత్సాహం నింపుతాయని విశ్లేషిస్తున్నారు.



# కాంగ్రెస్ ప్రజాపాలనలోనైనా ఈ పేదలకు ఇండ్లు మంజూరయ్యేనా..!

● ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలు ప్రస్తుత తెలంగాణ వరకు కలకొండలో ప్రభుత్వం ద్వారా ఇండ్ల మంజూరుకు పేదల ఎదురుచూపులు ● ఆర్థికస్థోమత లేక సొంతింటి నిర్మాణం చేపట్టని అభాగ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయాలంటున్న స్థానికులు



కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరుచేయనున్న ఇందిరమ్మ ఇల్లు నమూనా

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 09): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మొదలు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల వరకు ఆర్‌పిహెచ్, ఇందిరమ్మ మొదటి, రెండో, మూడో దశల ఇండ్లు వేల సంఖ్యలో మంజూరైనప్పటికి మాడ్గుల మండలం కలకొండ గ్రామంలో నేటికి పదుల సంఖ్యలో సరైన నివాసాలు లేక పూరి గుడిసెలు, మట్టిమిద్దెలు, కూలడానికి సిద్ధంగా వున్న నివాసాల్లో పేదలు ఆవాసముంటున్నారు. దేవుడు కరుణించినా.. పూజారీ కనికరించలేదన్న చందంగా గత ప్రభుత్వాలు మాడ్గుల మండల వ్యాప్తంగా ఇండ్లులేని పేదలకు వివిధ పథకాల ద్వారా వేల సంఖ్యలో ఇండ్లు మంజూరు చేసినప్పటికి ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక స్థోమత లేమితో ఇబ్బందులు పడుతున్న ఈ పేదలకు ప్రభుత్వం ద్వారా ఇండ్లు మంజూరుకాకపోవడానికి అధికారుల వైఫల్యమా లేక స్థానిక రాజకీయాల అన్నది జవాబులేని ప్రశ్నగా మారుతున్నది.కాగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంక్రాంతి నుండి ప్రారంభించనున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కలకొండ గ్రామంలో ఇండ్లులేని వందలాది మంది నిరుపేదలు దరకాస్తు చేసుకోగా స్థానిక అధికారులు, ఇందిరమ్మ కమిటీల సమన్వయంతో లబ్దిదారుల ఎంపికకు సర్వే సైతం పూర్తిచేశారు. ఈ నేపథ్యంలో గత యేడాది కురిసిన వర్షాలకు మట్టిమిద్దెలు కూలి నిరాశ్రయులైనవారు, కనిపెంచిన సంతానం లేక, ఉన్నా పట్టించుకోక, కట్టుకున్న భర్తను కోల్పోయిన ఒంటరి మహిళలతో పాటు ఆర్థిక ఇబ్బందుల మూలంగా సొంతిల్లు నిర్మించుకోలేని పేదలు ఈ పథకానికి దరకాస్తు చేసుకుని ఇండ్ల మంజూరుకై ఎదురుచూస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం తొలివిడతగా మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లలో నూటికి నూరుశాతం అర్హత కలిగిన నిరుపేదలందరికి ఇండ్లు మంజూరుచేయాలని స్థానికులు పేర్కొంటున్నారు.

## ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసి ఆదుకోవాలి

నాయిని సాలమ్మ – దళిత మహిళ, కలకొండ



దినసరి కూలీలుగా మాకు సరైన నివాసం లేక యేండ్ల కాలంగా మా అత్త నర్సమ్మ, నేను, నా భర్త సంజీవలు సంచులతో ఏర్పాటుచేసుకున్న పూరిగుడిసెలో నివాసముంటున్నాము. గతంలో ప్రభుత్వం ద్వారా ఇండ్లు మంజూరు చేయిస్తామని మా గ్రామనాయకులు తెలిపినప్పటికి ఎందువల్లనో మాకు ఇండ్లు రాలేదు. వర్షాకాలంలో ఈదురుగాలులకు పూరిగుడిసె పైకప్పు ఎగిరిపడి, పాములు, చీడపురుగుల భయంతో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం మా కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసి ఆదుకోవాలి.

## ఆర్థిక స్థోమత లేక ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బందిపడుతున్నా

ముత్తకంటి అలివేలు – బిసి మహిళ, కలకొండ



పుట్టుకతో రేచీకటితో ఉన్న నేను భర్తనుండి విడిపోయి ఒంటరి మహిళగా కూలిపనులతో జీవనం సాగిస్తున్నాను. ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న నాకు నా పుట్టింటి వారు బేస్‌మెంట్ వరకు నిర్మించినప్పటికి పూర్తి ఇంటినిర్మాణం చేసుకోవడానికి డబ్బులేక ఇబ్బంది పడుతున్నాను. నాకు ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేయాలి.

## వర్షాలకు ఉన్న మట్టిమిద్దె కూలిపోయి నిరాశ్రయురాలినయ్యాను

పసునూరి కృష్ణమ్మ – బి.సి మహిళ, కలకొండ




వికలత్వంతో బాధపడుతున్న నేను భర్తను కోల్పోయి వితంతువుగా మట్టి మిద్దెలో నివాసముండేదాన్ని. గత వర్షాకాలంలో మా మట్టిమిద్దె సైతం కూలిపోయి నిరాశ్రయు రాలినయ్యాను. ఇందిరమ్మ ఇంటికి దరకాస్తు చేసుకోగా అధికారులు మా ఇంటిని చూసి వివరాలు రాసుకున్నారు. నా కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసి ఆదుకోవాలి

## గత యేడాది భారీ వర్షానికి మట్టిమిద్దె కూలిపోయి అవస్థల్లో ఉన్నా..

పసునూరి వెంకటాచారి – కలకొండ



గత యేడాది జూలై 22న రాత్రి కురిసిన భారీ వర్షానికి మా మట్టి మిద్దె కూలిపడింది. అప్పట్లో అధికారులు కూలిపడ్డ మా మిద్దెను పరిశీలించి వివరాలు నమోదుచేసుకున్నప్పటికి నేటికి ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. ఇందిరమ్మ ఇంటి కొరకు దరకాస్తు చేసుకున్నా అధికారులు నాకు ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసేలా చూడాలి.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు కృషి

గొర్రె రవీందర్‌రెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్, ఇందిరమ్మ కమిటి సభ్యులు



మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు 745మంది నిరుపేదలు దరకాస్తు చేసుకున్నారు. మొదటి విడతలో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హులను గుర్తించేందుకు అవసరమైన సర్వేను సంబంధిత అధికారులు, ఇందిర మ్మ కమిటీ సభ్యులతో పూర్తిచేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్రాంతి నుండి ప్రారంభించే ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషిచేస్తున్నాము.

# మహేశ్వరం అభివృద్ధి ధ్యేయం సబితా రెడ్డి

మొదటిపేజీ తరువాయి...



మాట్లాడుతూన్న సబితాఇంద్రారెడ్డి

సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ... గతంలో కొన్ని సంవత్సరాలు గిరిజన సోదరులు తాండలను గ్రామ పంచాయతీలుగా చెయ్యలని చేసిన పోరాటాన్ని దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ రాగానే తాండలను గ్రామ పంచాయతీలుగా చేసి వారి పాలన వారే నిర్వహించుకునేటట్లు చేసిన ఘనత కేసీఆర్ దేనని,అందులో భాగంగానే నాగరం గ్రామ పంచాయతీలో ఉన్న పడమటి తాండను గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా గ్రామపంచాయతీకి కేటాయించిన నిధులతో తాండ రూపురేఖలు మారి పోయాయని,గత ప్రభుత్వంలోనే గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో నడిచాయని,ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఏ ఒక్క గ్రామ పంచాయతీకి ఇవ్వలేకపోయిందని అన్నారు. తప్పనిసరి స్థానిక ఎలక్షన్స్ చెయ్యాల్సి వచ్చిన పరిస్థితి ఏర్పడిందని. కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం లేనందున ఓటర్లను ప్రసన్నం చేసుకునే ఉద్దేశంతో మళ్ళీ రైతుబందు (రైతుబరోసా) ఇస్తామని మాయమాటలు చెప్తున్నారు. ఒకవేళ ఇచ్చిన ఎలక్షన్ కోసం ఒక్కసారే ఇస్తారని అన్నారు.సంపూర్ణ రుణమాఫీ చెయ్యనేలేదు,రెండు సార్లు రైతుబందు ఎగ్గొట్టారు. 15 వేలు ఇస్తామన్న రైతుబరోసా 12 వేలకు కుదించారని అని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టే ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేశారో చెప్పలేక చెప్పడానికి ఏమి చెయ్యలేదని, వారి లోపాలను కప్పిపుచ్చుకునేందుకే గతప్రభుత్వం ఏం చేసిందని ఎదురు దాడి చేస్తూ కల్లబొల్లి మాటలు చెప్తున్నారని పేర్కొన్నారు. గతంలో మీ మాయమాటలని నమ్మిన ప్రజలు ఇప్పుడు నమ్మేపరిస్థితిలో లేరని మీకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు

# ఉపముఖ్యమంత్రికి అమనగల్లులో ఘన స్వాగతం

మొదటిపేజీ తరువాయి... మార్కెట్‌కమిటి డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఏఎమ్‌సి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వస్పుల మానయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో ఉపముఖ్యమంత్రికి ఎదురేగి శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి వారు అనుకూలంగా నినాదాలు చేశారు. స్వాగతం పలికినవారిలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కాకె మల్లయ్య, ఖాదర్‌ఖాద్రి, ఎం. ఎ రహీం, ఖాదర్, విజయ్, రాఘవేందర్, జలాల్, గాజుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, నాయకులు అలీం, నాజర్, సురేష్‌నాయక్, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేటుకు ధీటుగా ఉత్తీర్ణత సాధించాలి

మొదటిపేజీ తరువాయి... ఆర్థికంగా తోడ్పాటు అందించినందుకు జిల్లా కలెక్టర్ ముందుగా వారిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ వసతి గృహాలలో చదివిన ఎందరో మేధావులు, రాజకీయ వేత్తలు, అధికారులు ఉన్నత స్థాయిలకు ఎదిగారని గుర్తు చేశారు.విద్యార్థులు వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదవడం మనకు వచ్చిన మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు సరైన లక్ష్యం చేరుకునేందుకు అందుకు అనుగుణంగా కార్యచరణ ఏర్పాటు చేసుకొని చదువుకోవాలన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఎదగాలన్న మొదటిగా కావలసింది చదువు, నిబద్ధత ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారి వారి లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువుతున్న ప్రతి విద్యార్థి కష్టపడాలని అదే విధంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 10కి పది శాతం గ్రేడ్ పాయింట్లు సాధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ కు ధీటుగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న డైట్ చార్జెస్ మార్పులపై మాట్లాడుతూ వారికి అందుతున్న డైట్ మెనూ అడిగి తెలుసుకున్నారు. మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి, అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో సునీత రెడ్డి, మంచాల ఎమ్మార్వో ఎం.వి ప్రసాద్ రావు, హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ డిఎల్పిఓ సాధన, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ కుసుమల లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లపై "టాస్క్ ఫోర్స్ అధికారుల" ఉక్కుపాదం.....

**● జిల్లాలో రెండూ పేకాట స్థావరాలపైన దాడులు చేసి 25 మందిని అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు ● పేకాట రాయుళ్ల నుంచి రూ.3,81,830 నగదు,27 ఫోన్లు స్వాదీనం ● ఏక్కడైన అసాంఘికా కార్యకలాపాలు,అక్రమ రవాణా జరిగితే టాస్క్‌ఫోర్స్‌కు తెలపండి ● జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి సూచన**



గంగ్యాడలో పట్టుబడిన పేకాట రాయుళ్లు.



నవాల్గలో పట్టుబడిన పేకాట రాయుళ్లు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 09)ః జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు పేకాట రాయుళ్లపై ఉక్కుపాదం మోపారు.జిల్లాలో ఏకకాలంలో రెండూ పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 25 మందిని అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి రూ.3,81,830 నగదు,27 సెల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సీఐ ఆంజనేయులు ఆద్వర్యంలో జిల్లాలోని నవాబ్‌పేట్ మరియు బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో ఉన్న పేకాట స్థావరాలపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా మొత్తం 2 పేకాట కేసులు నమోదు చేసి (25) మందిని అదుపులోకి తీసుకోని,వారి నుంచి రూ. 3,81,830,27 సెల్ ఫోన్స్ సీజ్ చేశారు.జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు నవాబుపేట పిఎస్ పరిధిలోని గంగ్యాడ గ్రామ శివారులో ఉన్న మల్లేశం ( గంగ్యాడ మాజీ సర్పంచ్) ఫామ్‌హౌస్‌లో పేకాట స్థావరం పైన దాడి చేసి పేకాట ఆడుతున్న 20 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి 3,26,510/-రూపాయల నగదు,22సెల్ ఫోన్‌లు,05 కార్లు మరియు 06 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.ఇట్టి విషయం పైన నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చే శారు.అదే విధంగా బషీరాబాద్ పీఎస్ పరిధిలోని బషీరాబాద్ మండలం నవాల్గ గ్రామంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం పేకాట స్థావరం పైన దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 05 గురు వ్యక్తులను పట్టుకొని వారి నుండి 55,320/- రూపాయల నగదు మరియు 05 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.జిల్లాలో ఎక్కడైనా పేకాట ఆడిన, ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణాలు చేసిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ ఆంజనేయులును సెల్ నెంబర్ 8712670022 ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.

## పోస్ట్-మెట్రిక్ ఉపకార వేతనాల
# దరఖాస్తు గడువు పొడగింపు

**● విద్యార్థులకు ముఖ్య సూచన ● షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్ కుమార్**



మేడ్చల్ జిల్లా, మేజర్ న్యూస్ (జనవరి 09)ః మేడ్చల్-మల్కాజిరి జిల్లాలోని పలు కళాశాలల్లో చదువుతున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు 2024-25 విద్యాసంవత్సరానికి పోస్ట్-మెట్రిక్ ఉపకార వేతనాల మంజూరు కోసం 31-03-2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్ తెలిపారు.

**రిజిస్ట్రేషన్ విధానం:**

1. కొత్తగా కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు కొత్త రిజిస్ట్రేషన్ చేయాలి.
2. గతంలో అడ్మిషన్ పొంది చదువును కొనసాగిస్తున్న విద్యార్థులు రెన్యువల్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.
3. దరఖాస్తు ప్రక్రియ కోసం ఈ-పాస్ వెబ్సైటు (జ్టిఇఃట://ఠీఠీఠీ.జ్ఞఇఞటట.ఛిజజ.జౌ్ఠి.జీ ను వినియోగించాలి.

**కళాశాలల ప్రిన్సిపాల్స్‌కి సూచనలు:**

కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లో అర్హులైన విద్యార్థులకు ఈ ఉపకార వేతనాల ప్రక్రియ గురించి అవగాహన కల్పించి, దరఖాస్తు పూర్తి చేయించేందుకు మార్గనిర్దేశం చేయాలి.

**డిజిటల్ కీ కొరకు:**

డిజిటల్ కీ అవసరమైతే, కళాశాల యాజమాన్యాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోంచాలి: ఎంఈవో వసంతకుమారి




శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 09)ః విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తమ పాఠశాలకు, రాష్ట్రానికి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని ఎంఈవో వసంతకుమారి అన్నారు. తూముకుంట మున్సిపాలిటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, విద్యతో పాటు విద్యార్థులు క్రీడలు, సామాజిక సేవా రంగాల్లో ప్రావీణ్యతను సాధించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి వార్షికోత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఇది మధురమైన జ్ఞాపకంగా ఉంటుంది, అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటాపాటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తూముకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి,రాజు యాదవ్ (కౌన్సిలర్), వేణుగోపాల రెడ్డి, కృష్ణా రెడ్డి, ప్రణయ్, వీర బ్రహ్మ చారి, ఉపాధ్యాయులు తిరుమలేశ్, సత్తిరెడ్డి, కృష్ణయ్య గౌడ్, శ్రీవార ప్రసాద్, రామచందర్ రెడ్డి, పద్మావతి, జయలక్ష్మి, తల్లితండ్రులు, వివిధ మండలాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు.ఈ వేడుక పాఠశాల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంలో కీలకంగా నిలిచిందని అందరూ అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 09)ః తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చౌడాపూర్ మండల శాఖ 2025 క్యాలెండర్ ను చౌడాపూర్ మండల విద్యాధికారి రామచందర్ తహసిల్దార్ ప్రభులు చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరణను మండల అధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు మల్లయ్య, డిప్యూటీ తహసిల్దార్ వెంకటాచారి,ఆర్ఐ లింగప్ప,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు పరిగి అశోక్,టి పి యు ఎస్ మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎబిసిడి వర్గీకరణలో బాజాప్త 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలి...

**● మాజీ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ● జనాభా ప్రాతిపదికన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు అమలుకాకుంటే ప్రజా పోరాటమే ● కీసరలో మాదిగలతో పిడమర్తి రవి ఆత్మీయ సమేళనం.... విజయవంతం**



కీసర, మేజర్ న్యూస్:మాదిగల ఆత్మగౌరవంగా పోరాడిన ఎబిసిడి వర్గీకరణలో మాదిగలకు బాజాప్త 12శాతం అమలు చేయాల్సిందేనని రాష్ట్ర మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. రాష్ట్ర మాదిగ హక్కుల పోరాట నాయకులు డా.మల్లేష్, బక్కని నర్సింగ్ రావు ల ఆధ్వర్యంలో ఉమ్మడి కీసర మండల మాదిగల ఆత్మీయ సమేళనం జరిగింది. గురువారం చిర్యాల్ లో జరిగిన సమావేశంకుమాజీ రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష డప్పులు...వేయి గొంతులు కార్యక్రమం ప్రభుత్వానికి వ్యతిరేకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేస్తానంటే కూడా అమరావతి లో చేయాల్సిన ఉద్యమాన్ని హైదరాబాద్ చేయాలనుకోవడం చాలా బాధాకరం అంటూ పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వర్గీకరణ కొరకు ఉద్యమం చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటే ఉంటూ వర్గీకరణ సాధించుకుంటామన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ఫిబ్రవరి 2న మాదిగ విద్యార్థి యువ గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాదిగలంతా పెద్ద ఎత్తున్న పాల్గొన్ని విజయవంతం చేయాలన్నారు. కీసర మండల అంబేద్కర్ సంఘము మాజీ అధ్యక్షుడు గంగి అంజనేయులు మాదిగల హక్కులు, చరిత్రపై పాడిన పాట అందరిని ఆక్కట్టుకుంది. కార్యక్రమంలో కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ ,ప్రధానకార్యదర్శి తుడుం శ్రీనివాస్ ,సమ్మయ్య ,శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ గంగి మల్లేష్ ,చినింగని నర్సింహ్మ ,బాలయ్య ,లింగం ,బందెలా స్వామి ,బక్కని కుమార్ ,బొడ జంగయ్య ,మంచాల రాజలింగం , గరుగుల మల్లేష్‌తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్.



మంచాల్, మేజర్ న్యూస్,( జనవరి 09) : నిరుపేద,మధ్యతరగతి కుటుంబాల కు చెందిన విద్యార్థులు విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన కొప్పుల రాజు, మంజుల కుమార్తెలు భువనేశ్వరి, పరమేశ్వరి లకు జెన్కో అసిస్టెంట్ ఇంజనీర్లుగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో గురువారం కుటుంబ సభ్యులతోపాటు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. భువనేశ్వరి, పరమేశ్వరి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అనిత, రంగాపూర్ బీఆర్ఎస్ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, సిహెచ్ విజయ్ కుమార్, వి నగేష్ గౌడ్, టి.లింగం, సిహెచ్ జంగయ్య, జి.సుధాకర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి అత్యుత్సాహం

● దేప భాస్కర్ రెడ్డి ● ప్రోటోకాల్, అధికార యంత్రాంగానికి సమాచారం లేకుండా ప్రారంభోత్సవం ● ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు వచ్చే కార్యక్రమంపై ఒంటెద్దు పోకడ ● సబిత తీరుపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 9):** మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఎప్పుడూ అధికార దాహం తప్పా... ఓ సిద్ధాంతం, ప్రోటోకాల్ తెలియదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి విమర్శించారు.గురువారం మహేశ్వరం మండలంలోని నాగారం పడమటి తండాలో గ్రామపంచాయతి భవనాన్ని ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సబిత అత్యుత్సాహం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ..కనీసం గ్రామపెద్దలకు, పంచాయతి రాజ్, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా హడావుడిగా ఓపెనింగ్ చేశారని దేప భాస్కర్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభోత్సవానికి వస్తానని చెప్పినా పెడచెవిన పెట్టి అధికారులకు సమాచారం ఇవ్వకుండా కేవలం బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. 5సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన సబితాకు రాజ్యాంగాన్ని, అధికార యంత్రాంగాన్ని గౌరవించాలన్న సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.కేవలం కలెక్టర్‌కు ఆరగంట ముందు చెప్పి ఎలా ప్రారంభోత్సవం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు మహేశ్వరం మండల నాయకులు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామపంచాయతీలు, నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు.



గ్రామ పంచాయితి భవనం ముందు ధర్న నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కనీసం పంచాయతీలకు నిధులు, జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నట్లు దేప భాస్కర్ రెడ్డి గుర్తుచేశారు.మాజీమంత్రి సబితకు శిలాఫలకాలపై ఉన్న ధ్యాస అభివృద్ధి, ప్రోటోకాల్ పై ఉండదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని సబితకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రాకముందే గ్రామస్థులు, కాంగ్రెస్ నేతలు కలిసి కొబ్బరికాయలు కొట్టి బిల్డింగ్ ప్రారంభించారు. మరోసారి మాజీమంత్రి సబితా ప్రోటోకాల్ పాటించకుండా అధికారులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ కార్యక్రమాలు చేస్తే అడ్డుకుంటామని కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్లేస్కూల్ సౌకర్యం

● అర్హులైన వారికి ప్రమోషన్‌లు కల్పించాలి ● గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 09) : రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్లేస్కూల్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి గిరిధర్ గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మార్సి భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో రేషియో విధానం అమలు చేయడం ద్వారా విద్యార్థులకు సకాలంలో సరైన విద్య అందుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో రేషియో విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా డిప్యూటి డిఈఓ, ఎంఈవోలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఎళ్ళుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ బదిలీలలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే చేపట్టడం ద్వారా అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. అదేవిదంగా పాఠశాలల్లో మధ్యాహ్నబోజన బాధ్యతను ఉపాద్యాయులకు అప్పజెప్పకుండా ప్రత్యేక సంస్థకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు ధంకర్ రాథోడ్, జిల్లా అసోషియేట్ ప్రెసిడెంట్ మనోహర్, యుటిఎఫ్ నాయకులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘ భవన నిర్మాణానికి మాజీ జడ్‌పిటిసి భూమిపూజ

జడ్‌పి నిధులు రూ. 9లక్షలతో చేపట్టే నూతన భవనం, ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించిన జి.పిఆర్



కురుమ సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 09): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో చేపట్టే కురుమసంఘం నూతన భవన నిర్మాణ పనులకు గురువారం మాడ్గుల తాజా మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి భూమిపూజ చేశారు. జిల్లా పరిషత్ నిధులు 5లక్షలతొ భవన నిర్మాణం, 4లక్షల రూపాయలతో ప్రహరీ నిర్మాణానికి సంబంధించి మొత్తం 9లక్షల రూపాయలతో చేపట్టే ఈ పనులకు కురుమసంఘం నాయకులతో కలిసి ఆయన పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పదవులతో నిమిత్తం లేకుండ ప్రజాసేవకు పాటుపడతానని తెలిపారు. మండల జడ్‌పిటిసిగా తాను అప్పారెడ్డిపల్లితో పాటు వివిధ గ్రామాలు, తాండాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్ధవతంగా అమలుచేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిల మేరకు ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారామహిళలకు



కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి

ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్‌తో పాటు గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, చేయూత పథకం ద్వారా బిపిఎల్‌కు దిగువన ఉన్న పేదలందరికి 10లక్షల రూపాయల లోపు రాజీవ్ ఆరోగ్య ఉచితవైద్యం వంటి హామిలను నిలబెట్టుకున్నదని, అంతేగాకుండ గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా ఏక కాలంలో 2లక్షల రూపాయల లోపు పంటరుణాలన్నింటిని మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నదాతల కుటుంబాల్లో ఆనందాన్ని నింపారని కొనియాడారు. ఈ సంక్రాంతి నుండి మరో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుందని, అందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా వంటికి కీలకమైనవని ప్రభాకర్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఏఈఈ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ తోట చంద్రయ్యయాదవ్, మాజీ ఉపసర్పంచ్ గౌరవరం భూపాల్‌రెడ్డి, కురుమసంఘం నాయకులు కాస సత్యనారాయణ, కాస వెంకటయ్య, అల్లి ఈదయ్య, అల్లి మల్లయ్య, యాదయ్య, కాస రాములు, కాస చంద్రయ్య, శ్రీను, పర్వతాలు, నర్సింహ్మ, బండి పెద్దయాదయ్య, కాంగ్రెస్ నాయకులు ఉడుతల వెంకటయ్యగౌడ్, కొడావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండ మధ్యం విక్రయిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు




హోటళ్ళ నిర్వాహకులకు సూచనలిస్తున్న సి.ఐ శివప్రసాద్

కద్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 09): కద్తాల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ కిరాణషాపులు, ఫాం హౌజ్‌లను గురువారం కద్తాల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ మధ్యం విక్రయాలు జరుపుతున్న ముగ్గురిపై కేసులు నమోదుచేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అను మతి లేకుండ మధ్యం విక్రయాలు జరిపినా, నిల్వ వుంచినా చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నిషేదిత గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాలు కలిగివున్నా, విక్రయాలు జరిపినా పోలీసుశాఖ కఠినచర్యలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భాషోపాధ్యాయ సంస్థ జిల్లా నూతన కమిటీ

● జిల్లా అధ్యక్షులుగా డాక్టర్.ఎండి బషీర్





ప్రధానకార్యదర్శి అనిల్ కుమార్

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 09): రంగారెడ్డి జిల్లా భాషాపాధ్యాయ సంస్థ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కర్రె గౌరి శంకర్ న్యాయాధికారి టి.జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్‌లో జూమ్ మీటింగ్‌లో నూతన కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా డాక్టర్.ఎండి బషీర్( నేదునూరు), ప్రధానకార్యదర్శి బండారి అనిల్ కుమార్ (సుభాన్‌పూర్), కోశాధికారి బాలస్వామి ( తుమ్మలూరు),మహిళాకార్యదర్శులు కళావతి, విజయలక్ష్మి, కవితరెడ్డి, రాజేశ్వరీ,అశ్విని, సంయుక్త కార్యదర్శి కేశవులను ఎన్నున్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... భాషా సేవకు కృషి చేయాలని, భాషోపాధ్యాయులను అప్‌గ్రేడ్‌కై పోరాడాలని సూచించారు.

# పలు డివిజన్లో అభివృద్ధి నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 09): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ,4వ, 8వ,27వ,డివిజన్లోని వెంకటేశ్వర కాలనీ సీ ఎం ఆర్ కాలనీలో బీటీ రోడ్లు డ్రైనేజీ వెంకటాద్రి కాలనీ సిసి రోడ్డు అంబేద్కర్ నగర్ బీట్ రోడ్డు నిర్మాణ పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... దశలవారీగా ప్రతి కాలనీలో అభివృద్ధి పనులను తర్వగతిగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఈ జ్యోతి, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, రామిడీ మాధురి వీర కర్ణ రెడ్డి,సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి, నాయకులు సంరెడ్డి వెంకట్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, ఏదుళ్ళ ప్రతాపరెడ్డి, రామిడి శూరకర్ణ రెడ్డి, జిల్లా రమేష్ గౌడ్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, నరసింహ యాతం మహేందర్, వివిధ డివిజన్లో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


# విద్యతోనే సంపూర్ణ వికాసం...

- పుట్టిన ఊరు ఋణం తీర్చుకుంటా
- కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి
- విద్య వాలంటరీ సాలరీ అందజేత



మాట్లాడుతున్న కార్పోరేటర్ హరిశంకర్ రెడ్డి.

మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 09)ః
విద్యతోనే సంపూర్ణ వికాసం లభిస్తుందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. ఇక్కర్తి తమ స్వగ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచేలా విద్యా రంగాన్ని మెరుగుపరచడానికి, నాణ్యమైన విద్యా అందించడానికి అవసరమైన అన్నిరకాల వసతులు సమాకురుస్తానని అన్నారు. 10వ తరగతి లో మంచి గ్రేడ్ తెచ్చుకొని ఉపాధ్యయులకు, తల్లితండ్రులకు, ఊరికి మంచిపేరు తేవడంతో పాటు ఉపాధ్యాయుల కొరతను తీరుస్తూ, విద్యవాలంటరిలను కొనసాగిస్తానని తెలిపారు. తన పుట్టిన ఊరి ఋణం తీర్చుకోవడానికి నాకు ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అదే విధంగా పాఠశాలలో విద్యా వాలంటీర్ కు సాలరీని ప్రధానోపాధ్యాయులు సమక్షంలో అందించారు. అనంతరం గ్రామ వాస్తవ్యులు కోరుటూరి బాలరాజు అనారోగ్యంతో బాధపడటంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయు లు శ్రీనివాసచార్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి
- బీసీల రిజర్వేషన్లను పెంచడానికి ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి
- కాంగ్రెస్ మేనిఫెస్టోలో 42 శాతం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి



తాండూరు మేజర్‌న్యూస్ (జనవరి 09)ః తెలంగాణలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూరు నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం సాయంత్రం గాంధీభవన్లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోతున్నామని ప్రకటించారు. అందుకు రాజ్ కుమార్ స్పందిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం పెంచడానికి ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం వరకు రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాజ్ కుమార్ కోరారు. తెలంగాణలో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీసీల రిజర్వేషన్ల పెంపునకు తక్షణమే చర్యలు చేపట్టాలని రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

# జిల్లాలోని మండలాలకు కొత్త అధ్యక్షులను ప్రకటించిన బీజేపీ...

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(జనవరి09)ః
వికారా బాద్ జిల్లాలోని 14 మండలాలకు బీజేపీ పార్టీ కొత్త అధ్యక్షులను ప్రకటించింది. జిల్లాలోని 14 మండలాల నూతన అధ్యక్షుల జాబితాను గురువారం పార్టీ జిల్లా రిటర్నింగ్ అధికారి పి. శంకర్ రావు ప్రకటించారు. వికారాబాద్ రూరల్ మండల అధ్యక్షునిగా జి. శివరాజ్ గౌడ్(ఓబిసి-గౌడ్), వికారాబాద్ టౌన్ అధ్యక్షురాలిగా యాస్కీ శిరీషా(జనరల్-వైశ్య), కోట్‌పల్లి మండల అధ్యక్షునిగా కందూరి శివకుమార్ (జనరల్-వైశ్య), మర్పల్లి మండల అధ్యక్షునిగా పి. రామేశ్వర్ రెడ్డి(జనరల్-రెడ్డి), మొమిన్‌పేట మండల అధ్యక్షునిగా జి. అశి రెడ్డి(జనరల్-రెడ్డి) ,తాండూరు టౌన్ అధ్యక్షునిగా నాగారం మల్లేష్(ఓబిసి-కురుమ), పెద్దేముల్ మండల అధ్యక్షునిగా జె. వీరేషం(ఓబిసి-జంగ్రా), బషీరాబాద్ మండల అధ్యక్షునిగా జగన్ ముదిరాజ్ (ఓబిసి-ముదిరాజ్), దోమ మండల అధ్యక్షునిగా బి. మల్లేష్ యాదవ్ (ఓబిసి-యాదవ్), గండీడ్ మండల అధ్యక్షునిగా కె. విజయ్ కుమార్(జనరల్-రెడ్డి), పరిగి టౌన్ అధ్యక్షునిగా జి. బాలకృష్ణ రెడ్డి(జనరల్-రెడ్డి), పూడూరు మండల అధ్యక్షునిగా టి. రాఘవేందర్ (ఓబిసి-గౌడ్), కుల్కచర్ల మండల అధ్యక్షునిగా జి. వెంకటేష్(ఓబిసి-ముదిరాజ్), చౌడపూర్ మండల అధ్యక్షునిగా బేగరి శ్రీనివాస్(ఎస్సీ-మాదిగ) లను ప్రకటించారు. నూతన మండలాల అధ్యక్షులుగా నియమితైనవారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం



క్రీడలను ప్రారంభిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 09)ఃక్రీడలతో మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని డిసిసి ఉపాధ్యక్షుడు బీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని కుస్మసముద్రం గ్రామంలో జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య, మైనార్టీ సెల్ నాయకులు జలీల్, గ్రామ నాయకులు రాములు, శ్రీనివాస్, బాబు, భాస్కర్, శ్రీరామ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



కొడంగల్, జనవరి 9 (మేజర్‌న్యూస్): కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థినిలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయురాలు సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఎంపీడీవో రామకృష్ణ నాయక్



కేజీబీవీ పాఠశాలలో భోజన సదుపాయని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 09)ఃవిద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధిపై కృషి చేయాలని అన్నారు. విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు సమకూర్చాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తామని చెప్పారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి దేవి కిషన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బైక్‌ను ఢీ కొట్టిన లారీ..వ్యక్తి దుర్మరణం



ప్రమాదంలో మృతి చెందిన బుగ్గప్ప , ప్రమాదానికి కారణమైన లారీ

కొడంగల్, జనవరి 9 (మేజర్ న్యూస్): బైక్‌ను లారీ ఢీ కొట్టిన సంఘటనలో వ్యక్తి మృతి చెందాడు. కొడంగల్ ఎస్ఐ జీవి. సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు..కొడంగల్ పట్టణానికి చెందిన బుగ్గప్ప (50) గురువారం ఉదయం శాంతినగర్ కాలనీ నుంచి బైక్‌పై పని నిమిత్తం కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో లాహోటీ కమాన్ దగ్గర మలుపులో రావుల్‌పల్లి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కేఏ 32 డీ 3220 నెంబరు గల లారీ ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో బుగ్గప్ప లారీ ముందు చక్రాల కింద పడిపోయాడు. దీంతో బుగ్గప్పకు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. బుగ్గప్ప మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై మృతుడి భార్య శేఖరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కుల్కచర్ల మండలం బిజెపి అధ్యక్షునిగా గుడాల వెంకటేష్ ముదిరాజ్...



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 09)ఃకుల్కచర్ల మండలం బిజెపి అధ్యక్షునిగా గుడల వెంకటేష్ ముదిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని బిజెపి ప్రాంతీయ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, టెలికం అడ్వైజర్ మెంబర్ ఘనపురం వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వారు మాట్లాడారు. బిజెపి బలోపేతానికి బూతు స్థాయి నుండి కష్టపడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి, జిల్లాకార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, బిజెపి సీనియర్ నాయకులు కమ్మరి మోనాచారి, మండల నాయకులు బాలకృష్ణ రెడ్డి, రమేష్ చారి, సందని బిచ్చన్న, చలివేంద్ర మహేష్, పెరుమాళ వెంకటేష్, పోమాల నరేష్, ప్రవీణ్, కాట్రావత్ మహేష్, బాయికాడి వెంకటేష్, కొండ ఆంజనేయులు, ఓబిసి అంజి, గాదె మల్లేష్, నేనెవత్ ధర్మే, రాతికిందే శివకుమార్, వడ్డే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

● దాతల సహకారంతో వాసవి మాత గుడి నిర్మాణం అద్భుతంగా జరగబోతుంది ● బాలాపూర్ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా



ఆర్యవైశ్య సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.

బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 09): దాతల సహకారంతో రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన స్థలంలో వాసవి మాత దేవాలయం పెద్ద ఎత్తున నిర్మాణం జరుగుతుందని బాలాపూర్ మం డల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా అన్నారు. గురువారం నాడు మందమల్లమ్మ చౌరస్తా లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో 2025 నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో ఏ కార్యక్రమం చేసిన మొదటి స్థానంలో ఉంటుందని, ఇక్కడ ప్రాంతంలో వైశ్య జనాభా ఎక్కువగా ఉంది కావున వారందరి సహకారంతో ముందుకు సాగుతున్నామని అన్నారు.

వాసవి మాత దేవాలయ నిర్మాణంలో సహకరిస్తున్న దాతలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అల్మాస్గూడ కు చెందిన కాలేజీ విద్యార్థిని చీదెళ్ల సాయి ప్రియకు దాత మురికి శ్రీనివాస సహాయంతో సైకిల్ ఇప్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనా రాయణ గుప్తా, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ గుప్తా, కోశాధికారి బద్రీనాథ్ గుప్తా, మహిళా అధ్యక్షులు డి. రమాదేవి గుప్తా, కొత్త రవి గుప్తా, బి మహేష్ గుప్తా, ఎన్. నాగేష్ గుప్తా, మండల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. మురళీధర్ గుప్తా, కోశాధికారి ఏ. బాల జంగయ్య గుప్తా, యువజన సంఘం అధ్యక్షులు ఆంజనేయులు గుప్తా, బడంగ్పేట్ అధ్యక్షులు టి శ్రీనివాస్ గుప్తా ,జల్ పల్లి అధ్యక్షులు ఏ. చంద్రప్రకాష్ గుప్తా, నాదర్గుల్ అధ్యక్షులు ఓంకార్ గుప్తా, కార్యవర్గ సభ్యులు వైశ్య బంధుమిత్రులు మహిళా మణులు పెద్ద ఎత్తున పాల్గొని ఆంగ్ల నూతన క్యాలెండర్ ముద్రణకు యాడ్స్ ఇచ్చిన దాతలకు విచ్చేసిన అతిథులకు శాలువాతో సత్కరించి, ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ బంధుమిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి పనులు

● పాత జీవో 515తోనే బీటీ రోడు పనులను ప్రారంభించిన మంత్రి ● అసెంబ్లీ స్పీకర్ బీఆర్ఎస్ పార్టీపై నిందలు మానుకోవాలి ● కేసీఆర్ హయాంలోనే తెలంగాణ దేశంలో నెంబర్1 ● మండల పార్టీ అధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్

చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి9) : బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభోత్సవాలు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్ అన్నారు. గురువారం చేవెళ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముడిమ్యాల గేట్ నుంచి మేడిపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి పాత జీవో 515తోనే తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పనులు ప్రారంభించారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బదులాం చేస్తే సహించేది లేదన్నారు. ఈసీ, మూసీ వాగులపై బ్రిడ్జిల నిర్మాణాలు గత బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, షాబాద్లో పరిశ్రమలు, శంకర్పల్లిలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు గత ప్రభుత్వమే చర్యలు తీసుకుందన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్పై చేసిన అనుచిత వ్యాఖ్యలు, గత ప్రభుత్వంపై వేస్తున్న నిందలను వెనక్కుతీసుకోవాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్1 రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలుమాజీ సర్పంచ్ నరహరిరెడ్డి డైరెక్టర్ క్రిష్ణ, నాయకులు నారాయణ, ప్రభాకర్, విగ్నేష్గౌడ్, ఎల్లయ్య, మాణిక్యరెడ్డి, అబ్దుల్ గనీ, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి: ఆర్డీవో చంద్రకళ

● పదిలో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.10వేలు అందిస్తా.. ● బీఆర్ఎస్ నాయకులు విగ్నేష్గౌడ్

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆర్డీవో



చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి9) : విద్యార్థులు లక్ష్యం ఏర్పరుచుకొని వాటిని సాధించే దిశగా కష్టపడి చదవాలని ఆర్డీవో చంద్రకళ అన్నారు. చేవెళ్లలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాత, బీఆర్ఎస్ నాయకులు విగ్నేష్గౌడ్, తహసీల్దార్ కృష్ణయ్యతో కలిసి ఆర్డీవో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో అబద్ధం ఆడవద్దని, గొప్పలక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. పదిలో 100 శాతం ఫలితాలు సాధించాలని, ఈమేరకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. 10/10 జీపీఏ సాధించిన సాధించిన విద్యార్థులకు రూ.1000 చొప్పున ఇస్తానని వెల్లడించారు. దాత, బీఆర్ఎస్ నాయకులు విగ్నేష్గౌడ్ మాట్లాడుతూ..పదో తరగతిలో 10/10 జీపీఏసాధించిన విద్యార్థులకు రూ. 10వేలు ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. 10 తరగతిలో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు తాను కూడా రూ. 1000 అందిస్తానని తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వేత, ఉపాధ్యాయులు రేణుక, కవిత తదితరులు ఉన్నారు.

## బంజార మౌఖిక సాహిత్యంపై డాక్టరేట్ అందుకున్న ధరావత్ జ్యోతి



ధరావత్ జ్యోతిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కందుకూరు, మేజర్న్యూస్ ( జనవరి 09): కందుకూరు మండలం నేదునూరు తెలంగాణ ఆదర్శ పాఠశాల,కళాశాలలో విధులు నిర్వహిస్తున్న పీజీటీ తెలుగు ఉపాధ్యాయురాలు ధరావత్ జ్యోతి డాక్టరేట్ అందుకున్నారు.ఉస్మానియా యూని వర్సిటీ ఓరియంటల్ విభాగం నుండి తెలుగు సాహిత్యంలో "నాగర్కర్నూల్ జిల్లా మౌఖిక సాహిత్యం-పరిశీలన" అంశంపై తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాచ్య కళాశాల ప్రిన్సిపల్ సిమ్మానాయక్ పర్యవేక్షణలో పరిశోధన చేసి పీహెచ్డీ పట్టా పొందారు.ఈ సందర్భంగా గురువారం కళాశాల ప్రిన్సిపల్ విష్ణుప్రియ, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పేద రికాన్ని అధిగమించి ఉద్యోగాన్ని సాధించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న జ్యోతిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ చారి,పరమేశ్వర్, కుముదుని, గురురాజరెడ్డి, కొండల రావు, పుష్పలత,మార్త గ్రేస్, సుమేరా అహ్మద్, కరుణాకర్, సునీత, వెంకటరమణ, విజయలక్ష్మి, వేణుగోపాల్, పల్లవి,కిరణ్మయి,ఎల్.శేఖర్, హరీష్ పాల్గొన్నారు.

## బీజేఎంసీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కమిషనర్కు విన్నవించిన జీ.సురేష్

గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 09): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 20 వ డివిజన్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని జీ.సురేష్ అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని 20 వ డివిజన్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను కమిషనర్ శరత్చంద్రకు వివరించారు. ఈ మేరకు వినతిపత్రాన్ని కమిషనర్కు అందించారు. అనంతరం జీ.సురేష్ మాట్లాడుతూ.. కార్పోరేషన్లో రోజురోజుకు అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ విషయంపై ఎవరూ దృష్టి పెట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 09): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని బుద్వేల్ నేతాజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థులు ఉత్తమమైన ముగ్గులను వేసి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఐదవ తరగతికి చెందిన మనీష మొదటి బహుమతి, 4 వ తరగతికి చెందిన షిపు హర్షిత, తృతీయ బహుమతి 3 వ తరగతికి చెందిన శ్రీ జ్యోతి, ప్రోత్సాహక బహుమతులు అనుకుమారి, భారతి, కుమారి, వరలక్ష్మి, తనియాలు గెలుపొందారు.ఈ మేరకు బహుమతులను క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి శుక్రవారం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్ రెడ్డి, శ్రీనివాస్, నవీన్రెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.బాల కృష్ణ, జీ.మమత, ఏ.మహేశ్వర్,ఎస్.లక్ష్మి, పి.యాదమ్మ పాల్గొన్నారు.

## పేదింటి కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిది షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



జిల్లేడు చౌదరిగూడెం, జనవరి 9, (మేజర్ న్యూస్): పేదింటి కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం వరం లాంటిదని ఈ పథకాన్ని మరింత పటిష్టం చేసి ప్రతి పేదింటి ఆడబిడ్డలకు లబ్ది చేకూరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం నాడు షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమం లో జిల్లేడు చౌదరిగూడెం మండలంలో మంజూరైన వివిధ గ్రామాలకు చెందిన 63 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలలో ఆడ బిడ్డల పెళ్లిళ్లు చేసినప్పుడు ఆ తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడుతారని వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వారికి ఈ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో రకాలుగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ వస్తుందని, రానున్న కాలంలో ఆడపిల్లల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పెళ్లి కానుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయానికి వచ్చి చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లేడ్ చౌదరిగూడెం తహసీల్దార్ జగదీశ్వర్, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మహమ్మద్ ఇబ్రహీం, కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లేడు చౌదరి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, ఎజాస్ అలీ, సలీం, బాలరాజ్, గోపాల్, శివమౌళి, పాలమూరు యాదయ్య, పిట్ట రజిత, యాదగిరి గౌడ్, లింగం గౌడ్, భాస్కర్, గోబ్రియానాయక్, బోయ రామచంద్రయ్య, జగన్మోహన్ రెడ్డి, జక్కని రవి, సురేందర్, వెంకట్ రాములు, అశోక్ ఆయా గ్రామాల పార్టీ నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కీసర ఆర్డీవోగా వెంకట ఉపేందర్ రెడ్డి నియామకం

### సైదులు సిరిసిల్లకు బదిలీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 09)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కీసర రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో)గా వెంకట ఉపేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఇక్కడ ఇప్పటివరకు పనిచేసిన ఆర్డీవో సైదులు సిరిసిల్ల జిల్లాకు బదిలీ అయ్యారు.సైదులు ఇటీవల మేడ్చల్ జిల్లా భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహించి, రెండు నెలల క్రితం కీసర ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ వ్యవధిలోనే ఆయనను ప్రభుత్వం సిరిసిల్ల జిల్లాకు బదిలీ చేసింది.కాగా, ఇప్పుడు కీసర డివిజన్ ఆర్డీవోగా నియమితులైన వెంకట ఉపేందర్ రెడ్డి ఇదివరకు కూడా ఈ పదవిని నిర్వహించారు. అప్పట్లో ఆయనను సిరిసిల్లకు బదిలీ చేసిన ప్రభుత్వం తాజాగా తిరిగి కీసర డివిజన్ ఆర్డీవోగా నియమించడం గమనార్హం.

**సాధించిన అనుభవం:**

వెంకట ఉపేందర్ రెడ్డి గతంలో తన సుదీర్ఘ అనుభవంతో కీసర డివిజన్‌లో పరిపాలనకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. స్థానిక భూవివాదాలు, భూసేకరణ అంశాల్లో సమర్థంగా వ్యవహరించారు. ఇప్పుడు మరోసారి అదే బాధ్యతలను చేపట్టడం ద్వారా ఆయన అనుభవం స్థానిక సమస్యల పరిష్కారానికి తోడ్పడగలదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**కీసర డివిజన్ పరిస్థితులు:**

కీసర డివిజన్ కీలకమైన రెవెన్యూ ప్రాంతం కావడంతో ఈ నియామకం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. భూసేకరణ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతుండటంతో ఆర్డీవోగా వెంకట ఉపేందర్ రెడ్డి నియామకం ప్రజలలో ఆశాభావం కలిగించింది.

**ప్రజలు కోరుకుంటున్నదేంటంటే:**

నూతన ఆర్డీవోగా విచ్చేసిన వెంకట ఉపేందర్ రెడ్డి ప్రజల సమస్యలపై దృష్టి సారించి, వేగవంతమైన పరిష్కారం చూపాలని స్థానికులు ఆశిస్తున్నారు.

# టియుటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

బంట్వారం, మేజర్‌న్యూస్ (జనవరి 09)ః బంటారం మండల కేంద్రంలో మండల వనరుల కేంద్రం ఆవరణలో గురువారం ఎమ్మార్వో విజయ్ కుమార్, ఎంఈఓ వెంకటేశ్వరరావు, ఎంపీ ఓ నాగరాజ్ చేతుల మీదుగా టి యు టి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి యు టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్సి ప్రకటించి పెండింగ్ బకాయిలు వెంటనే ప్రకటించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దివ్యనాయక్, జిల్లా కార్యదర్శిలు శ్రీనివాస్, ప్రభాకర్, బంటారం మండల అధ్యక్షులు రాఘువేంద్ర, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, ఉపాధ్యాయులు అంజిలయ్య, శేఖర్, సంధ్య, గణేష్, పరశురాం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ ఎంతో కృషి

- మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్
- టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 09)ఃఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ ఎంతో కృషి చేస్తుందని మండల విద్యాశాఖ అధికారి హబిబ్ అహ్మద్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు అన్నారు. గురువారం మండల కేంద్రంలో అయ్యప్ప కొండ దగ్గర టీఎస్ యుటి ఎఫ్ మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు రాక ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం శరత్ కృష్ణ, పుట్టాపహాడ్




క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టీఎస్ యుటిఎఫ్ సంఘ నాయకుడు.

జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మతుల్లా, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యదర్శి శంకర్, మండలం గౌరవాధ్యక్షులు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, మహిళ ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రతికున్నంత వరకు బిజెపితోనే పయనం

- బిజెపి మండల అధ్యక్షుడికి ఘన సన్మానం



పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 09)ః బిజెపి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని మండల శాఖ నూతన అధ్యక్షులు రాఘువేందర్ పేర్కొన్నారు పార్టీ అధ్యక్షుడిగా తనకు రెండవసారి అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు గురువారం మండల పరిధిలోని మన్నెగూడ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయనకు ఫిలిం సెన్సార్ బోర్డ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు జిల్లా మండల కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అందరి సహకారంతో మండల ంలో పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు,నాయకులు నవీన్ జోషి, బీజేవైఎం అధ్యక్షులు పాండు, మండల ఉపాధ్యక్షులు శ్రీశైలం, జంగయ్య, కృష్ణ,నరసింహులు, బూత్ అధ్యక్షులు సుభాన్, మహేష్, అంజయ్య, రవి, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీ నిర్వహించిన దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు




దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 09)ః దోమ మండల కేంద్రంలో ఆగ్రోస్ రైతుసేవా కేంద్రంలో ఎరువులు, విత్తనాలు మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో విత్తనాలను, ఎరువులను ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా ఎవరు విక్రయించ రాదుఅన్ని అన్నారు. ఒకవేళ ఎవరైనా వికయిస్తే నా దృష్టికి వచ్చిన ఎటువంటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అని అన్నారు ,రైతులు ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో విధిగా బిల్లులు ఇవ్వాలని, దుకాణాల ఎదుట ధరల పట్టిక ఏర్పాటు చేయాలని దుకాణాల నిర్వాహకులకు ఉద్దేశపూర్వకంగా విత్తనాలకు బ్లాక్ మార్కెట్ సృష్టించిన అధిక ధరలకు విక్రయించిన చర్యలు తీసుకుంటామని అన్నారు.. దుకాణాలలో స్టాక్ రిజిస్టర్లు ఇతర రికార్డులను వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ నిర్వాహకులు విజయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# మా గ్రామాన్ని సల్లగా సూడు తల్లి

- ఘనంగా బంగారు మైసమ్మ జాతర ఉత్సవాలు



పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 09)ః

గ్రామదేవతల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో బంగారు మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలను గ్రామ పెద్దల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి అత్యంత ప్రీతి పాత్రమైన బోనాలు డప్పుల దరువులతో పోతురాజుల విన్యాసాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. జోగిని మాత జోష్యం చెప్పడం జరిగింది. అమ్మవారిని నమ్ముకుంటే రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు యువజన సంఘాల సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాండూరులో బైక్‌లు నడిపిన 16 మంది మైనర్స్‌పై కేసులు నమోదు

- టౌన్ ఎస్ఎచ్ఓ సంతోష్ కుమార్ వెల్లడి



మైనర్స్ నడిపిన బైక్‌లను పట్టుకున్న పోలీసులు

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 09)ః తాండూరు పట్టణ పోలీస్‌లు మరో అడుగు ముందుకు వేసి గురువారం నాడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాలు నడుపుతున్న మైనర్స్ కు కళ్ళెం వేశారు బైక్‌లు నడిపిన మైనర్స్ తో పాటు వారికి వాహనాలు ఇచ్చిన యాజమానులపై కేసులు చేశారు మోటార్ వాహనాల యాక్ట్ కింద పదహారు మంది పై కేసులు నమోదు చేశారు జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి ఆదేశాలు, డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి సూచనలమేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (సీఐ ) సంతోష్ కుమార్ పేర్కొన్నారు తాండూరు టౌన్ లోని ప్రధాన కూడాళ్ళు, కళాశాలలు, పాఠశాలల దగ్గర స్పెషల్ డ్రైవ్ చేపట్టి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు మైనర్స్ వాహనాలు బైక్‌లు నడపడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి అని ఆయన గుర్తు చేశారు పేరెంట్స్ తమ పిల్లల పట్ల శ్రద్ధ తీసుకొని ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని సీఐ సూచించారు. ప్రభుత్వనిబంధనల ను ఎవరు ఉల్లంగించిన చర్యలు తప్పావు అని సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

# చౌడాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా బి.శ్రీనివాస్

చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 09)ః తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా పరిధిలోని వివిధ మండలాలకు నూతన మండల అధ్యక్షులుగా గ్రామాలలోని కమిటీల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టి కమిటీ సభ్యుల అభిప్రాయం మేరకు మండల అధ్యక్షులను నియమించడం జరిగింది. చౌడాపూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా అందరి అభిప్రాయం మేరకు బ్యాగారి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బందయ్యా మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో అధ్యక్షుడికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్, రామాంజనేయులు సీనియర్ నాయకులు జనార్ధన్, మాసయ్య, వెంకటేశం, నర్సింలు, బాలరాజ్, బ్రహ్మం, రమేష్, మోహన్, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

# విద్య అనేది శాంతి, సమానత్వం సాధించే సాధనం

- ఈటల రాజేందర్ • సెంటు బేటానియా స్కూల్‌లో స్ఫూర్తిదాయక కార్యక్రమం




కీసర,మేజర్ న్యూస్ (జనవరి, 9):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సెంటు బేటానియా స్కూల్‌లో జరిగిన విద్యా అవగాహన కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా ప్రాధాన్యతను తెలియజేస్తూ స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు.

**"ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనది"**

ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "ప్రపంచంలో ఎన్నో వృత్తులు ఉన్నా, వారందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయులది. అందుకే ఉపాధ్యాయ వృత్తికి నాకు ఎంతో గౌరవం ఉంది," అని తెలిపారు. అబ్దుల్ కలాం చెప్పినట్లు, "విద్య అనేది సమాజంలో శాంతి, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం వంటి విలువలను సాధించే శక్తివంతమైన సాధనం" అని ఆయన వివరించారు.

**విద్యార్థులకు సూచనలు:**

"చదువు లేకుండా మంచి జీవితం సాధ్యం కాదు."

"తరగతి గది అంటే కేవలం నాలుగు గోడలు కాదు, అది నాలుగు దిక్కులను రూపొందించే పునాది."



నెల్సన్ మండేలా చెప్పినట్లు, "ప్రపంచాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం చదువే."

"ఉన్నత లక్ష్యాలను సాధించడానికి తాత్కాలిక ఆనందాలను త్యజించాలి."

ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, మున్సిపల్ బీఆరెస్ అధ్యక్షుడు శ్రీధర్, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్,పంగ హరిబాబు, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస రెడ్డి,మాజీ షామిర్ పేట ఎంపీపీ చంద్ర శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఉపన్యాసం ద్వారా స్ఫూర్తి పొందారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సహించాలనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.



## ఇండ్లపైనుండి ఉన్న హైటెన్షన్ విద్యుత్ వైర్లను తొలిగించాలని వినతి



**ఉప ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న గుర్రం కేశవులు, నాయకులు**

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 09): ఇండ్లపై నుండి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ హైటెన్షన్ వైర్లను తొలగించేలా చర్యలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టు విక్రమార్కకు ఏఎమ్‌సి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్‌కాలనీ వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవితో కలిసి వనపర్తిలో నిర్వహించే కార్యక్రమానికి ఆమనగల్లు మీదుగా వెళ్తున్న ఉపముఖ్యమంత్రిని స్థానిక నాయకులు కలిసి దశాబ్దాల కిందట ఈ కాలనీలో ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములు ఉండేవని, ప్రస్తుతం కాలనీగా ఏర్పడి వందల సంఖ్యలో ప్రజలు నివాసాలు ఏర్పరచుకొని నివసిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికే విద్యుత్ హై టెన్షన్ వైర్లతో ఎంతోమంది తీవ్ర గాయాలకు గురైనట్లు, ఇంటిలోని గృహోపకరణ వస్తువులు దగ్ధమైనట్లు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. తమ ఇళ్లకు అవరోధం గా ఉన్న హైటెన్షన్ కరెంటు లైన్ తొలగించి, ఇబ్బందులు పరిష్కరించాలని కాలనీవాసులు ఉప ముఖ్యమంత్రిని వేడుకున్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు వినతిపత్రం అందజేసినవారిలో కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి (పోలెపల్లి) శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్, శ్రీకాంత్‌కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో ఉపముఖ్యమంత్రికి

## కాంగ్రెస్ నేతల స్వాగతం



ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 09): వనపర్తి లో గురువారం నిర్వహి ంచే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రోడ్డు మార్గంలో వెళ్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవితో కలిసి వెళ్తున్న ఉప ముఖ్యమంత్రిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, సేవాలాల్‌సేనా జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్పతినాయక్‌లు శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 09)
ఃసిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని చాపలగూడెం గ్రామానికి చెందిన గుంటి సాయప్పకు 60వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ వైద్య సేవలకు నోచుకోని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లయ్య, మైనార్టీ సెల్ నాయకులు జలీల్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ సరస్వతి ఆదేశానుసారంగా

## అక్రమ నిర్మాణం కూల్చివేత



**మున్సిపల్ ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని కమిషనర్.**

బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 09): నాదర్గుల్ గ్రామంలో అక్రమ నిర్మాణం షెడ్డును కమిషనర్ ఆదేశానంసారంగా కూల్చివేత. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ పరిధిలో సర్వేనెంబర్180/ఏ లో 1100 చదరపు గజాలలో అక్రమం గా నిర్మించిన షెడ్‌ను మునిసిపల్ కమిషనర్ సరస్వతి ఆదేశానుసారంగా టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ బి. లాలప్ప సిబ్బందితో కలిసి గురువారం కూల్చివేశారు. బిఎంసి నగరపాలక సంస్థ పరిధిలో మునిసిపల్ కమిషనర్ అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన ప్లానుకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

బడంగ్పేట్ నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ కాలనీ వాసులు ప్రజలందరూ మునిసిపల్ అనుమతి తీసుకుని ప్లాను ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ఈ సందర్భంగా కమిషనర్ సరస్వతి కోరారు.




**కమిషనర్ ఆదేశానుసారంతో కూల్చివేత**

# ఆపరేషన్ స్మైల్-11లో 20మంది బాల కార్మికుల విముక్తి

- ఆరుమంది యజమానులపై ఎఫ్ఐఆర్
- వివరాలు వెల్లడించిన జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్ వెంకటేష్

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 09):తాండూరు ప్రాంతంలోని వివిధ రంగాల యాజమాన్యాలు బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వికారాబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్పర్సన్ వెంకటేష్ హెచ్చరించారు. గురువారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలోని ఠాగూర్ హాల్లో ఈనెల 1 నుంచి 9వ తేదీ వరకు తాండూరు ప్రాంతంలోని పాలిషింగ్ యూనిట్లు, ఇటుక భట్టీ, వెల్డింగ్ షాపుల్లో పనిచేస్తున్న బాల కార్మికులపై ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరిలో 20 మంది బాల కార్మికులను గుర్తించి విముక్తి కల్పించడం జరిగిందన్నారు. ఆయా యాజమాన్యాలతో బాల కార్మికులను పనిలో పెట్టుకోవదని, వారిని పాఠశాలకు పంపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆరుగురు యాజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.తాండూరు మండల పరిధిలోని అంతారం సమీపంలో గల ఇటుక బట్టీ యజమాని శ్రీనివాస్ పై ఎఫ్ఎస్ఐఆర్‌నమోదు చేసి అందులో పనిచేస్తున్న మహారాష్ట్రకు చెందిన నలుగురు బాల కార్మికులకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. అదే విధంగా జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు బాల కార్మికులు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన ముగ్గురు బాల కార్మికులు,



తెలంగాణ రాష్ట్రానికి చెందిన 11 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా మరో 18 మంది ఐఆర్‌తోపాటు రెండు డ్రాఫ్డేఔట్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. యాజమాన్యాలు ఎవరైనా బాల కార్మికులు ఎవరైనా పనిలో పెట్టుకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆపరేష్ స్మైల్లో వికారాబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ప్రకాష్, సంగమేష్ తోపాటు ఆపరేషన్ స్మైల్ విభాగం ప్రతినిధులు మైపాల్, నరేష్ కుమార్, లీగల్ ఆఫీసర్ సంతోష్, లేబర్ ఆఫీసర్ ఆనంద్, శేఖర్, బస్వరాజ్, మమత తదితరులున్నారు.

# ముక్కోటి శోభ... నేడు వైకుంఠ ఏకాదశి

● ఉత్తర ద్వార దర్శనం
● మోక్షదాయకం ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం వేడుకలకు ముస్తాబు ● ఆలయ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ






శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 09): వైకుంఠ ఏకాదశి, హిందువుల అత్యంత పవిత్రమైన పండుగల్లో ఒకటి, నేడు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు. ఇది ముక్కోటి ఏకాదశి అని కూడా పిలవబడుతుంది. పురాణాల ప్రకారం, ఈ రోజున మహావిష్ణువుకు ప్రీతికరమైన ఉత్తర ద్వారం ద్వారా స్వామి దర్శనం మోక్షదాయకంగా భావించబడుతుంది.

**ఉద్దెమర్రి గ్రామంలో వైభవం:**

మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో ఉన్న శ్రీ విష్ణు శివాలయం (అక్కన్న మాదన్న ఆలయం) వైకుంఠ ఏకాదశి వేడుకల కోసం ముస్తాబైంది. ఆలయ పూజారి, గ్రామ పురోహితుడు త్రిగుల్ల వెంకటేశ్వర శర్మ గారి పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటల నుంచి భక్తుల కోసం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయబడింది.

**దేవాలయ కమిటీ కీలక సభ్యుల సమాచారం:**

దేవాలయం కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ, సభ్యులు వేకువజాము నుంచే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తర ద్వార దర్శనం ప్రాధాన్యత :పురాణాల ప్రకారం, ఈ రోజున వైకుంఠం సప్తద్వారాలు తెరుచుకుంటాయి. మహా విష్ణువు గరుడ వాహనారుడై ముక్కోటి దేవతలతో భక్తులకు దర్శనమిస్తాడని నమ్మకం. ఉత్తర ద్వార దర్శనం భక్తులకు సుఖసంతోషాలు, ఐశ్వర్యాలను అందించడంతో పాటు పితృదేవతలకు స్వర్గప్రాప్తిని కలిగిస్తుందని విశ్వాసం.



ఆలయ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ

**వైకుంఠ ఏకాదశి ఆచరణలు** : ఉపవాసం, జాగరణ చేయడం. బియ్యంతో చేసిన ఆహారం మానుకుని పిండితో తయారు చేసిన వంటకాలు భుజించడం. నారాయణ నామస్మరణ చేయడం. వైష్ణవాలయంలో గడిపితే శుభప్రదం.

**దేవాలయ కమిటీ సందేశం:**

భక్తులందరూ ఈ పవిత్ర దినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకుని శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహాన్ని పొందాలని కోరుకుంటున్నాం, అని కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ తెలిపారు. సంవత్సరాంతం భక్తుల సందడితో ఆలయ ఆవరణ గళగళలాడనుంది.

## దౌల్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షులుగా కమ్మరి అశోక్

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 09):



దౌల్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు గా మాటూర్ గ్రామనికి చెందిన కమ్మరి అశోక్ ను నియమించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. గ్రామం గ్రామాన కమిటీలు వేస్తూ బిజెపి సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

● ఐనాపూర్ భాస్కర్ గౌడ్



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్న్యూస్ (జనవరి 09): దోమ మండల పరిధిలోని ఐయినాపూర్ గ్రామంలో బోయిని శ్రీనివాస్, 30 సంవత్సరాలు బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఐయినాపూర్ గ్రామ సమాజ సేవకులు అయినటువంటి భాస్కర్ గౌడ్ రూ. 5000 వేలు అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. అలాగే పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డితో మాట్లాడి వారికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, బోయిని రాఘవేంద్ర, మేకల శ్రీను, ప్యాట రాములు, సైదుపల్లి కృష్ణ, మేకల శ్రీనివాస్, మేకల రమేష్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ దోమ మండల అధ్యక్షుడిగా బొంగు మల్లేశం



దోమ, మేజర్న్యూస్ (జనవరి 09): దోమ మండల బీజేపీ అధ్యక్షుడిగా కొత్తపల్లి గ్రామానికి చెందిన బొంగు మల్లేశం ఎన్నికయ్యారు. బీజేపీ అంతర్గత ఎన్నికల్లో భాగంగా నూతన అధ్యక్షుడు నియామకం జరిగింది. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని అడుగడుగునా ప్రశ్నిస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన దోమ మండల సీనియర్ నాయకుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. దీంతో నూతన అధ్యక్షుడికి పలువురు అభినందనలు తెలిపారు.

## తపస్ దోమ మండల క్యాలెండర్ ఆవిష్కరించిన విద్యాధికారి వెంకట్




దోమ, మేజర్న్యూస్ (జనవరి 09): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టి పి యు ఎస్) దోమ మండలశాఖ 2025 క్యాలెండర్ మండల విద్యాధికారి వెంకట్ చేతుల మీద ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ మండల విద్యాధికారి వెంకట్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర బాధ్యులు జాకా వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర,బహదుర్, జిల్లా బాధ్యులు లక్ష్మన్, బుచిలింగం, చంద్రమౌళి, గోపాల్,ఆర్.శ్రీనివాస్, నవీన్, మం డల అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,మండల గౌరవ అధ్యక్షులు వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్, పృథ్వి,మోహన్, సహకార్యదర్శి యు. నర్సింలు, బొంపల్లి కాంప్లెక్స్ ఇన్చార్జి జి. వెంకటేష్, సాంస్కృతిక కార్యదర్శి అశోక్, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



దోమ, మేజర్న్యూస్ (జనవరి 09): దోమ మండలపరిధిలో ని మోత్కూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన పిచ్చకుంట్ల సత్యమ్మ గురువారం ఉదయం మరణించారు. ఈ విషయం తెలుసుకొని తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరులను వారి ఇంటికి పంపించి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో లింగయ్య,నర్సింలు,చంద్ర శేఖర్,రాములు, మహేష్, వెంకటయ్య,తిరుమలయ్య, హన్మంతు, ఇస్వయ్య, చంద్రయ్య,నర్సింలు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి దోమ మండల అధ్యక్షుడు మల్లేష్ను సన్మానించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్న్యూస్ (జనవరి 09): దోమ మండలపరిధిలో ని కొత్తపల్లి గ్రామానికి చెందిన బొంగు మల్లేష్ నూతన బీజేపి దోమ మండల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి. ఈకార్యక్రమంలో గుర్రప్ప, లింగయ్య, నర్సింలు,నితిన్,మహేష్,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్న్యూస్ (జనవరి 09): దోమ మండలపరిధిలో ని మోత్కూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన బైండ్ల లాలమ్మ సోమవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకొని తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరులను వారి ఇంటికి పంపించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో లింగయ్య, వెంకటయ్య, తిరుమలయ్య, నర్సింలు, అంజిలయ్య, శ్రీనివాస్, మల్లేష్, వెంకటయ్య, రాములు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



దోమ, మేజర్న్యూస్ (జనవరి 09): దోమ మండలపరిధిలో ని ఐనపూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన బోయిని శ్రీనివాస్ బుధవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వచ్చి భౌతిక దేహానికి నివాళులు తెలిపి, రూ. 20,000 ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మేకల యాదయ్య, మేకల గోవర్ధన్, నర్సింలు, వెంకట్రాములు ,నారాయణ, లింగయ్య, నర్సింలు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్‌పేట్ మండల బీజేపి అధ్యక్షులుగా జి. ఆశిరెడ్డి



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 09): భారతీయ జనతా పార్టీ మోమిన్ పేట్ మండల అధ్యక్షులు. గొ నీగులూరి ఆశి రెడ్డి నియామకం అయినట్లు బిజెపి జిల్లా ఇన్చార్జి పెరల్లా శేకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా మోమిన్ పెట్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా గొంగు లూరి ఆశి రెడ్డి మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ భూత్ అధ్యక్షులకు నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీకి కృషి చేస్తా అన్నారు. మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు పెద్దలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చిన జిల్లా నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని అందరు నాయకులను కార్యకర్తలను బూత్ అధ్యక్షులను కలుపుకొని పార్టీని బలోపేతం చేయడానికి శాయా శక్తులకు కృషి చేస్తానని తెలిపారు.